RNI: TELTEL12215

https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu

# ప్రభాత సూర్యుడు

నిజం దాగదు.. వార్త ఆగదు

జాతీయ తెలుగు దినపత్రిక

www.prabhathasuryudu.com

తెలంగాణ | ఎడిటర్ : చెరుకు ఉపేందర్ | శుక్రవారం | 26.04.2024

సంపుటి : 1 | సంచిక : 298 | పేజీలు : 4 | వెల : 5/-

## బిజేపిలో చేరికలు

అబ్దుల్లాపూర్‌మెట్ – ప్రభాత సూర్యుడు

రంగారెడ్డి జిల్లా పెద్ద అంబర్‌పేట్ మున్సిపాలిటీ పరిధిలోని పసుమాముల గ్రామానికి చెందిన కాంగ్రేస్ యువజన నాయకుడు చెవుల శ్రీహరి సీనియర్ నాయకులు కుంట్లూరు వెంకటేష్ గౌడ్ ఆద్వర్యంలో బీజేపి పార్టీ చేరికల కమిటీ చైర్మన్ ఈటెల రాజెందర్ సమక్షంలో చేరారు. శ్రీహరి తోపాటు మరికొందరు యూత్ నాయకులు చేరారు. ఈ సందర్భంగా జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపి గెలుపుకోసం కృషి చేస్తామని తెలిపారు.



### తెలంగాణలో

# కాషాయ జెండా రెపరెపలాడిస్తాం



**“ తెలంగాణలో బిజేపి అత్యధిక పార్లమెంట్ స్థానాలను కైవసం చేసుకొని, కాషాయ జెండా రెపరెలాడించి ప్రధాని మోదీకి బహుమతిగా అందజేస్తామని, నరేంద్ర మోదీని ముచ్చటగా మూడోసారి ప్రధాన మంత్రిని చేస్తామని మల్కాజిగిరి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి, మాజీ మంత్రి ఈటల రాజేందర్ స్పష్టం చేసారు. ఈటెల రాజేందర్ గురువారం ప్రభాత సూర్యుడు దినపత్రిక చీఫ్ ఎడిటర్ కస్బా శంకర్ రావుతో ముఖాముఖిలో పాల్గొని పలు కీలక అంశాలను ప్రస్తావించారు. ”**

- రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ కనుమరుగు
- కవిత అరెస్ట్‌తో దిక్కు తోచని స్థితిలో కెసిఆర్
- ముస్లిం మహిళలు సైతం బిజెపి వైపు చూపు
- మళ్ళీ మోదీనే మూడోసారి ప్రధాని
- ప్రభాత సూర్యుడు దినపత్రిక చీఫ్ ఎడిటర్ కస్బా శంకర్ రావుతో ముఖాముఖిలో మల్కాజ్‌గిరి ఎంపి అభ్యర్థి ఈటెల రాజేందర్

పొలిటికల్ డెస్క్ – ప్రభాత సూర్యుడు

జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ నుండి అత్యధిక మెజారిటీ స్థానాలను గెలిచి ప్రధాని మోదీకి బహుమతిగా ఇస్తామని మల్కాజ్‌గిరి పార్లమెంట్ బిజేపి అభ్యర్థి ఈటెల రాజేందర్ స్పష్టం చేసారు. ఆచరణ సాధ్యంకాని హామీలతో తెలంగాణ ప్రజలకు మాయ మాటలు చెప్పి రాష్ట్రంలో కాంగ్రేస్ అధికారంలోకి వచ్చిందని, అనతికాలంలోనే కాంగ్రేస్ ప్రభుత్వం గారడీలను తెలంగాణ ప్రజలు గ్రహించారని తెలిపారు. ప్రస్తుతం జరగబోయే పార్లమెంట్ ఎన్నికల సమరంలో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని పేర్కొన్నారు. గత పది సంవత్సరాల కెసిఆర్ పాలనలో బిఆర్ఎస్ పార్టీ తెలంగాణకు చేసిందేమిలేదని, గత ఎన్నికల్లో కాంగ్రేస్ అలవిగాని ఆరు గ్యారంటీలను నమ్మి తెలంగాణ ప్రజలు మోసపోయారని, ప్రజలు బిఆర్ఎస్, కాంగ్రేస్‌లను నమ్మే పరిస్థితి లేదని అన్నారు. దేశం అంతటా మోదీ హవా వీస్తోందని, తెలంగాణ రాష్ట్రంలో ప్రజలందరు కూడా మోదీ గ్యారెంటీల వైపే చూస్తున్నారని, రాష్ట్రంలోని 17 లోక్‌సభ స్థానాల్లో బిజేపికే అత్యధిక స్థానాలను ప్రజలు కట్టబెడతారని ఆశాభావం వ్యక్తంచేశారు. ఈటెల రాజేందర్ పోటీ చేస్తున్న మల్కాజ్‌గిరి పార్లమెంట్ స్థానాన్ని ప్రస్తావించగా..చాలా కాలం నుండి మల్కాజ్‌గిరి ప్రాంత ప్రజలతో తనకు సన్నిహిత సంబంధాలు ఉన్నాయని, అన్ని వర్గాల ప్రజలు తన గెలుపుకు కృషి చేస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా మహిళలు ముందుకొచ్చి స్వచ్ఛందంగా ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్నారని అన్నారు. కెసిఆర్ అధికారం కోల్పోయినా ఇంకా సిఎంగానే భావిస్తున్నారని, ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో కల్వకుంట్ల కవిత అరెస్టుతో బిఆర్ఎస్ పార్టీ, కెసిఆర్ దిక్కుతోచని అయోమయ స్థితిలో ఉన్నారని హాస్యాస్పదించారు. బిఆర్ఎస్ అధికారం కోల్పోయిన వెంటనే కారు ఖాళీయై బిఆర్ఎస్ నాయకులు కమలం వైపు క్యూ కట్టారని, పార్లమెంట్ ఎన్నికల తర్వాత బిఆర్ఎస్ పార్టీ రాష్ట్రంలో కనుమరుగవుతుందని జోస్యం చెప్పారు. గుండుగుత్తాగా బిఆర్ఎస్ కార్యకర్తలు కమలం నీడన చేరాలని భావిస్తున్నారని పేర్కొన్నారు. ప్రపంచ దేశాలన్ని మోదీ వైపుకే చూస్తున్నాయని, కేవలం భారత్‌లోనే కాదు, అగ్రదేశాల్లోను మోదీ క్రేజ్ బలంగా ఉందని ఈ సందర్భంగా కొనియాడారు.

బిజేపి అంటే కేవలం మతతత్వ పార్టీ కాదని ప్రధాని మోదీ నిరూపించారని, అందుకు నిదర్శనం కశ్మీర్‌లో ఆర్టిక్ 370 రద్దు, త్రిపుల్ తలాఖ్ బిల్‌తోనే నిరూపించబడిందని తెలిపారు. త్రిపుల్ తలాఖ్‌తో మోదీ దేశంలోని ముస్లీం మహిళలకు తగిన న్యాయం చేశారని భావిస్తున్నారని అన్నారు. మైనారిటీ వర్గాలు, ముస్లీం మహిళలు సైతం మోదీకి బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు. హైదరాబాద్ పార్లమెంట్ స్థానంలో ఎంఐఎం పార్టీ కంచుకోట అని భ్రమలో ఉన్న అసదొద్దిన్ ఓవైసీకి బిజేపి మహిళ అభ్యర్థి మాదవి లత ముచ్చేమటలు పట్టిస్తుందని, ఈ ఎన్నికల్లో పాతబస్తీ అడ్డాపై కాషాయం జెండా ఎగరడం పక్కా అని అన్నారు. పాతబస్తీ ప్రజలకు మంచిరోజులు రానున్నాయని పేర్కొన్నారు. గడిచిన 10 సంవత్సరాల కాలంలో దేశంలో ఎక్కడ కూడా మత ఘర్షణలు, మతకలహాలు జరగలేదని, మతసామరస్యానికి మారుపేరే బిజేపి అని అన్నారు. ఏది ఏమైనా తెలంగాణలో జరుగుతున్న పార్లమెంట్ ఎన్నికలు మతసామరస్యానికి అనుకూలంగా, కుటుంబ పాలనలకు వ్యతిరేకంగా జరుగుతున్న ఎన్నికలని , మల్కాజ్‌గిరి పార్లమెంట్ స్థానం రాష్ట్రంలోనే అత్యధిక భారీ మెజారిటీతో గెలవబోతుందని ఈ సందర్భంగా ఈటెల రాజేందర్ ధీమా వ్యక్తం చేశారు.